
4 లో

## గార్లలో గాలి వాన బీభత్సం


# కెరటం న్యూస్


( సామాన్యుడి ఆయుధం )

సోమవారం 22, ఏప్రిల్ 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ


## నా గెలుపు కోసం

# సైనికుల్లా పని చేయాలి

- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు
- పార్లమెంట్‌లో ప్రజా గొంతుకనై ప్రశ్నిస్తా
- తెలంగాణ ప్రయోజనాలు కోసం గెలిపించండి
- ఐదేళ్లు కార్యకర్తలకు అండగా ఉంటా
- కారేపల్లి మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే బాణోత్ మదన్ లాల్



కారేపల్లి, కెరటం న్యూస్

తెలంగాణా ప్రయోజనాలు కాపాడేందుకు పార్లమెంట్ లో ప్రశ్నించే గొంతుకనై ఉండేందుకు మంచి మెజార్టీతో గెలిపించి, పార్లమెంట్‌కు పంపించాలని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు ఓటర్లను కోరారు. ఇప్పుడు కష్టపడి గెలిపించండి... ఐదేళ్లు మీకు అండగా ఉండి, కార్యకర్తలను కాపాడుకుంటానని చెప్పారు.బూత్ స్థాయిలో రాత్రి%శీ%బవళ్ళు సైనికుల్లా పని చేసే, తనను గెలిపించాలన్నారు. ప్రజల్లోకి వెళ్లి కాంగ్రెస్ మోసాన్ని వివరించి, చైతన్య పర్చాలన్నారు.10 ఏళ్ళు కేసీఆర్ నిర్దేశకత్వం లో బ్రహ్మండమైన అభివృద్ధి చేసుకున్నామని, కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం చేతగాని తనం వల్ల రాష్ట్రం సంక్షోభంలో కూరుకుపోయిందని అన్నారు. ప్రజల్ని అంటిపెట్టు కొని, పని చేయలన్నారు. తెలంగాణ కు పూర్వ వైభవం రావాలంటే బీఆర్ఎస్ అభ్యర్థులు మిగతా 2లో..










2 లో

## ప్రొద్దుటూరు గ్రామంలో

# మొక్కజొన్న పంట దగ్ధం




# నా గెలుపు కోసం సైనికుల్లా పని చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

గెలవాలన్నారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ నామను చారిత్రాత్మకంగా గెలిపించుకోవడం ద్వారా బీఆర్ ఎస్ పార్టీ కి పూర్వ వైభవం తీసుకురావాలన్నారు. తెలంగాణా ప్రయోజనాలు కాపాడడం ఒక్క బీఆర్ఎస్ వల్లనే సాధ్యమవు తుందన్నారు. రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ నామ నాగేశ్వరరావు ను గెలిపించుకోవడంద్వారా పార్టీని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. సమర్ధవంతంగా పని చేసే నామ నాగేశ్వరరావు గెలిస్తేనే తెలంగాణా హక్కులు కాపాడబడతాయని చెప్పారు. కాంగ్రెస్ ను తరమికొట్టి, తెలంగాణా ను రక్షించుకోవాలని అన్నారు ఇంటింటికి వెళ్లి నామ విజయానికి కృషి చేయాలని పార్టీ వైరా నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ అన్నారు. జెట్పీటీసీ జగన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బత్తుల శ్రీనివాసరావు , ఉన్నం వీరేందర్, ఎంపీటీసీ మూడ్ జ్యోతి, నర్సింగ్ శ్రీనివాసరావు, గౌసుద్దీన్, హన్మకొండ రమేష్, దొంతెన రవీందర్, శంకర్ తదితరులు తో పాటు నామ సేవా సమితి నుంచి తాళ్లూరి హరీష్, సరిపూడి గోపి, పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.




## ఎన్నికల ప్రక్రియను వేగవంతం చెయ్యాలి

- కలెక్టర్ వి పి గౌతమ్

**ఖమ్మం, ఏప్రిల్ 21, కెరటం న్యూస్:** ఎన్నికల ప్రక్రియ వేగవంతం చేయాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. ఆదివారం నూతన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో సహాయ రిటర్నింగ్ అధికారులతో లోకసభ సాధారణ ఎన్నికలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ, ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఎన్నికల పనులు నిర్ణీత వ్యవధిలోగా పూర్తి చేయాలన్నారు. మొదటి ర్యాండమైజేషన్ తదుపరి ఇవిఎం యంత్రాలు సంబంధిత అసెంబ్లీ సెగ్మెంట్ల స్ట్రాంగ్ రూం లకు తరలించినట్లు ఆయన అన్నారు. మే, 3, 4 తేదీల్లో ఇవిఎం ల రెండో ర్యా%శీ%డమైజేషన్, కమీషనింగ్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఇందుకై కమీషనింగ్ కొరకు స్ట్రాంగ్ రూం కు దగ్గర్లో అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. కమీషనింగ్ ప్రక్రియలో ఎలాంటి తప్పిదాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ ప్రక్రియపై అభ్యర్థులకు సమాచారం ఇచ్చి, వారి సమక్షంలో చేపట్టాలన్నారు. ఇవిఎం ల రవాణాలో హమాలీలకు అసెంబ్లీ సెగ్మెంట్ తెలిసే విధంగా టీ షర్టులపై స్టిక్కర్లు వేయించాలన్నారు. ఓటరు స్లిప్పుల పంపిణీని ఈ నెల 25 నుండి చేపట్టాలన్నారు. ఇంటింటికి పంపిణీ చేయాలని, బల్క్ పంపిణీ చేయరాదని ఆయన తెలిపారు. ఓటర్ స్లిప్పుల పంపిణీలో సెక్టార్ అధికారులు పూర్తిగా భాగస్వామ్యం అయి, పంపిణీ పర్యవేక్షణ చేయాలన్నారు. ఓటర్ స్లిప్పులతో పాటు ఓటర్ హెల్ప్ లైన్, సి-విజిల్, ఓటు ఎలా వేయాలో అవగాహన కల్పించాలని, సి-విజిల్ డౌన్లోడ్ చేయించాలని ఆయన అన్నారు. పోలింగ్ తేదీ, సమయం తెలియజేస్తూ, పోలింగ్ స్టేషన్ లకు వచ్చేలా ఓటర్లకు ఆహ్వానం పలకాలన్నారు. సెక్టార్ అధికారులకు వాహనాల ఏర్పాటుచేసినట్లు, అట్టి వాహనాలు సహాయ రిటర్నింగ్ అధికారులు ప్రారంభించి, సెక్టార్ అధికారులకు అప్పగించాలన్నారు. బూత్ లెవల్ అధికారులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయాలన్నారు. రెండు రోజుల్లో జిల్లాకు ఎపిక్ కార్డులు వస్తాయని, మరో రెండు రోజుల్లో ఎపిక్ కార్డుల బట్వాడా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మే, 3 నుండి హెూం ఓటింగ్ ప్రక్రియ ప్రారంభించాలన్నారు. ఇందుకై సరిపోను టీముల ఏర్పాటు చేయాలన్నారు. హెూం ఓటింగ్ టీములకు శిక్షణ ఇవ్వాలన్నారు. పోస్టల్ ఓటింగ్ ప్రక్రియ మే, 3న ప్రారంభం అవుతున్నందున, దీనికి ముందు పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు పూర్తి చేయాలన్నారు. రోజువారి హెూం ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ భద్రపర్చుటకు, పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూం ను తెరవడం, మూయడం చేసు సందర్భంలో అభ్యర్థులకు నోటీసులు ఇచ్చి వారి సమక్షంలో తెరవడం, మూయడం చేయాలన్నారు. వివిస్టి టీములని క్రియాశీలం చేయాలన్నారు. అనుభవజ్ఞులైన వీడియోగ్రాఫర్ లను వివిస్టి టీములలో వినియోగించాలన్నారు. మేజర్ సభలు, కార్యక్రమాల్లో సహాయ వ్యయ పరిశీలకులు హాజరయ్యేలా చూడాలన్నారు. పోలింగ్ కేంద్రాలను సందర్శించి, కనీస మౌళిక సనుపాయాలకల్పన పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పాఠశాలల్లో మంజూరు పనులు ఈ నెల 23 లోగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మే నెల 1,2, 6,7 తేదీల్లో పోలింగ్ శిక్షణా కార్యక్రమాలు చేపట్టాలన్నా రు. క్రియాశీలకంగా వుంటూ, షెడ్యూల్ ప్రకారం పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని రిటర్నింగ్ అధికారి తెలిపారు. ఈ సమీక్ష లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణ సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, మిర్నల్ శ్రేష్ఠ, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, ఆర్డీవోలు గణేష్, రాజేందర్, డిఆర్డీఓ సన్యాసయ్య, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరు గ్రామంలో మొక్కజొన్న పంట దగ్ధం



**చింతకాని కెరటం న్యూస్ ప్రతినిధి:** మండల పరిధిలోని ప్రొద్దుటూరు గ్రామంలో గుద్దేటి నరేష్ అనే వ్యక్తి రెండు ఎకరాల కౌలుకి తీసుకొని వ్యవసాయం చేస్తున్నాడు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికొచ్చే సమయానికి రెండు ఎకరాల మొక్కజొన్న పంట కాలి బూడిద అవ్వడం ఎంతో బాధ కలిగిస్తుందని రైతు తన ఆవేదన వ్యక్త పరిచాడు. రెండు ఎకరాలకు కలిపి కౌలు యాభై వేల రూపాయలు మరియు పంట పెట్టుబడి లక్షా యాభై వేల రూపాయలు, ఖర్చు మొత్తం రెండు లక్షల రూపాయలు బూడిద పాలు అయ్యాయని వాపోయాడు. పంటను కోపించిన రైతులు తమ పొలంలో ఉన్న మొక్కజొన్న దంటుకు నిప్పు పెట్టరాదని అలా చేయడం వలన ఎండాకాలంలో ఇలాంటి పరిణామాలు చోటుచేసుకుంటాయని, వారి పొలంతో పాటు తన పక్కన రైతు పొలం కూడా సగం కాలిపోయిందని తెలిపారు.

**ప్రభుత్వమే న్యాయం చెయ్యాలి**

పంట కోసం రెండు లక్షల రూపాయలు వడ్డీకి తెచ్చుకుని వ్యవసాయం చేశా కానీ ఇప్పుడు అవి తీర్చే దారే లేదు. ఇలాంటి ఘటనలు జరక్కుండా ప్రభుత్వం రైతుల్లో అవగాహన నింపాలి. ప్రభుత్వం మరియు అధికారులు స్పందించి న్యాయం చెయ్యాలని కోరుతున్నా.

## జర్నలిస్ట్ శ్రీనివాస్‌ను పరామర్శించిన మీడియా అకాడమీ చైర్మన్



**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్:** రోడ్డు గుండా కారులో ఢిల్లీకి వెళ్తూ శనివారం రాత్రి మధ్యప్రదేశ్ లో రోడ్డు ప్రమాదానికి గురైన ఢిల్లీ సీనియర్ జర్నలిస్టులు శ్రీనివాస్ రావు(Tv5), గోపి (స్వతంత్ర) లకు మెరుగైన చికిత్స కోసం సికింద్రాబాద్ యశోద ఆసుపత్రికి తరలించారు. గోపి స్వల్ప గాయాలతో చికిత్స పొంది డిశ్చార్జ్ అయ్యాడు. శ్రీనివాస్ రావుకు బలమైన గాయాలు తగలడంతో చికిత్స పొందుతున్నాడు. ఈ సమాచారం అందుకున్న వెంటనే తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం నేత కె.విరాహత్ అలీలు యశోద ఆసుపత్రికి వెళ్లి శ్రీనివాస్ రావును పరామర్శించి, అతని ఆరోగ్య పరిస్థితిని వైద్యులతో అడిగి తెలుసుకున్నారు. మెరుగైన చికిత్స అందించేందుకు చర్యలు తీసుకోవాలని వైద్యులకుమీడియాఅకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి సూచించారు.


## నామా ప్రచార రథాలను బీఆర్ఎస్ మండల నాయకులు



**చింతకాని, కెరటం న్యూస్:** ఖమ్మం పార్లమెంట్ బి.ఆర్.ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు గారి విజయాన్ని కాంక్షిస్తూ చింతకాని మండలం నికి సంబంధించి రెండు ప్రచార రథాలను ప్రారంభించిన మండలం బిఆర్ఎస్ అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య జెడ్పిటిసి పర్చగాని తిరుపతి కిషోర్ ఈ కార్యక్రమంలో కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు,వైస్ ఎంపీపీ గురిజాల హనుమంతరావు మండల రైతు కన్వీనర్ పొనుగోటి రత్నాకర్ నాయకులు మాజీ కార్యదర్శి వేముల నరసయ్య అంబటి వేంకటేశ్వర్లు,ఆదాం,అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మలపై హత్యకుట్రపై సమగ్ర విచారణ జరపాలి

- **విలేకరుల సమావేశంలో రైతు ఆత్మహత్యల నివారణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జంజీరాల**
- **ప్రధాని నరేంద్ర మోడీ మరియు బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పి ఓట్లు అడగాలి**



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

నలభై ఏళ్ల సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను గత అసెంబ్లీ ఎన్నికల్లో అడ్డు తొలగించేందుకు, హత్యకు కుట్ర పన్నిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి పోలీసులు నిందితులను కఠినంగా శిక్షించాలని కాంగ్రెస్ పార్టీ రైతు ఆత్మహత్యల నివారణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జంజీరాల రాజేష్ డిమాండ్ చేశారు . నగరంలోని తన కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జంజీరాల మాట్లాడారు . పార్లమెంట్ ఎన్నికల్లో పోటీచేసే మతోన్మాద బీజేపీ పార్టీ అభ్యర్థులు ప్రధాని నరేంద్ర మోడీ ప్రజలకు చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పి , ఓట్లు అడగాలని అన్నారు . బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ , కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీల అమలును బీజేపీ ప్రభుత్వం మొండి చేయి చూపించిందని జంజీరాల విమర్శించారు . నిరుద్యోగులకు ఉపాధి , రైతులకు రుణమాఫీ కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు . పెట్రోల్,డీజిల్ , గ్యాస్ నిత్యావసర ధరలను నియంత్రించడంలో బీజేపీ ప్రభుత్వం ఫెయిల్ అయ్యిందని ఆరోపించారు . ఖమ్మం పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసే నామ నాగేశ్వరరావు ఖమ్మం కు కేంద్రం నుంచి తెచ్చిన నిధులు , చేసిన అభివృద్ధి చెప్పాలని ప్రశ్నించారు . కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు హామీలను నెరవేర్చి ప్రజల మెప్పు పొందుతుందని జంజీరాల రాజేష్ స్పష్టం చేశారు . ఆరు గ్యారంటీలలో ఇప్పటికే అమలు చేసిన కొన్ని గ్యారంటీల అమలు ప్రజా ఆదరణ పొందాయని గుర్తు చేశారు . కేంద్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలి, కార్పొరేట్ శక్తులకు రెడ్ కార్పెట్ తో పెద్దపీఠ వేస్తోందని తెలిపారు . మోడీ ప్రభుత్వం రైతులకు ఎంఎస్పీ కల్పిస్తామని మోసపూరిత మాటలు చెప్పి , గుర్రాలతో తొక్కించిన విషయాన్ని జంజీరాల గుర్తు చేశారు . బీజేపీ పార్టీ అభ్యర్థులు ప్రజలను ఓట్లు అభ్యర్థించే క్రమంలో, లక్ష 60 వేల కోట్ల అప్పును ఏవిధంగా తీరుస్తారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు . ఈ సమావేశంలో 37వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉడుత లక్ష్మణ్ రావు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలిగా కార్మిక నాయకుడు జి.సక్రు



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి**

శ్రమజీవుల కష్టాలు,స్వేద జీవుల బాధలు ఆ శ్రమను అనుభవించిన వారికే చాలా బాగా తెలుస్తాయని,మిర్చి పంట చేతికి రాక రైతులు ఉపాధి కూలీలుగా మారి,మండుటెండల్లో మాడి కుటుంబ పోషణకు,అప్పుల చెల్లింపులకు నానా అవస్థలు పడుతుంటే,వారి బాధలు పంచుకుని వారిలో ఆత్మస్థైర్యం నింపేందుకు ఉపాధి కూలీలతో పాటు మహబూబాబాద్ జిల్లా ఏఐకేఎంఎస్ ప్రధాన కార్యదర్శి జి.సక్రు ఉపాధి హామీ కూలీగా మారి పనిచేశారు, ఆదివారం గార్ల మండలం లోని పెద్దకిష్టాపురం గ్రామంలో తన పేర గల ఉపాధి హామీ జాబ్ కార్డు ద్వారా దాదాకుంట చెరువు పూడికతీత పనుల్లో ఉపాధి హామీ కూలీలు-రైతులతో కలిసి పనిచేసి,వారితో సరదా ముచ్చట్ల నడుమ స్థైర్యపు బాటలు వేశారు. అలాగే ఉపాధి హామీలో సౌకర్యాల లేమిని స్వయంగా అనుభవించి, వసతుల పట్ల ఆరా తీసి,వేసవిలో మండుటెండల్లో పని చేస్తున్న ఉపాధి హామీ కూలీలకు మంచినీరు,నీడ తదితర కనీస వసతులను ప్రభుత్వం వెంటనే కల్పించాలని,పని చేసిన కాలానికి తక్షణమే బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు.ఉద్యమ మాలి-ఉపాధి కూలీగా తమతో కలిసి పనిచేసి,తమ బాధల పట్టించుకున్నందుకు ప్రజలు ఆయనను అభినందించారు...

# కార్యకర్తలకు అండగా ఉంటా:నామ





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉండి, కాపాడుకుంటానని బీఆర్ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు భరోసా ఇచ్చారు రఘునాధపాలెం మండలం గణేశ్వరం గ్రామలో ఆదివారం యసా రామారావు బంధువు గాజుల వీరయ్య గారు ఉప్పలమ్మ పెట్టుకోగా నామ నాగేశ్వరరావు వారింటికి వెళ్లి, కుటుంబ సభ్యులు, గ్రామస్తులతో మమేకం అయ్యారు. ఈ సందర్భంగా నామ మాట్లాడుతూ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించి , పార్లమెంట్ కు పంపించాలని గ్రామస్తులను కోరారు.గ్రామ స్థాయిలో ఇంటింటికి వెళ్లి ప్రతి ఓటరును కలిసి, తన గెలుపునకు పని చేయాలన్నారు. పాత మిత్రులను, శ్రేయోభిలాషులను, అభిమానులను కలవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, శీలంశెట్టి వీరభద్రం, యసా రామారావు, మాజీ సర్పంచ్ లు మెంటె%శీ% రామారావు, యెల్ల బాబు,ఆకుల గాంధీ, కనగంటి హన్మంతరావు, దుంప రవి, జోగు గోవర్ధన్, కొర్రా తులస్య, జోగు పుల్లయ్య,తాళ్లూరి హరీష్, పాల్వంచ రాజేష్,చీకటి రాంబాబు , సరిపూడి గోపి తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీ నామ



**నేలకొండపల్లి, కెరటం న్యూస్:**

నేలకొండపల్లి మండలం చెన్నారం గ్రామానికి చెందిన తలశిల వెంకట రామ వీర గోపాలరావు - మాలతి గారి కుమార్తె వివాహం ఆదివారం రాత్రి సూర్యాపేట జిల్లా కోదాడ లోని గుడుగుంట్ల అప్పయ్య సుబ్బమ్మ కల్యాణ మండపంలో జరగగా, ఖమ్మం పార్లమెంట్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు గారు వివాహ మహోత్సవానికి హాజరై, నూతన వధూవరులు హరిత - శాంతన్ కుమార్‌లను అక్షింతలు వేసి, నూరేళ్లు చల్లగా జీవించాలని ఆశీర్వదించి, దీవించారు. ఈ సందర్భంగా ఇరు కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారి సంతోషలో భాగస్వాము లయ్యారు. ఈ కార్యక్రమంలో మోరంపూడి ప్రసాద్, చిత్తారు సింహాద్రి యాదవ్, నామ సేవా సమితి నుంచి కృష్ణ ప్రసాద్ , తదితరులు పాల్గొన్నారు.

# గార్లలో గాలి వాన బీభత్సం

### నేలకూలిన చెట్లు మరియు కరెంటు స్తంభం..

కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి
ఆదివారం గార్ల మండలం లో సాయంత్రం గాలి వాన ఉరుములు మెరుపులతో వర్షం కురిసింది గాలివానకు గార్ల నుండి సత్యనారాయణపురం మార్గం మధ్యలో



భారీ చెట్లు నేలకులాయి కరెంటు స్తంభాలు విరిగి తీగలు తెగి



పడ్డాయి గాలివాన మొదలవుగానే విద్యుత్ సరఫరా నిలిచిపోయింది ఎటువంటి ప్రమాదం జరగకముందే అధికారులు చెట్లను తొలగించి కరెంటు మరమ్మత్తులు చేయాలని ప్రజలు కోరుతున్నారు, వచ్చిన గాలివానకు ప్రజలు జాగ్రత్తలు వహించగలరని అధికారులు కోరుతున్నారు సాయంత్రం నుండి విద్యుత్ సరఫరా లేకపోవడంతో చిన్నపిల్లలు ముసలి వాళ్లు మండల ప్రజలు ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు వీలైనంత తొందరగా మరమ్మతులు పూర్తిచేసి విద్యుత్ అందిస్తామని విద్యుత్ శాఖ వారు తెలిపారు...

### గార్ల మండలంలో కొబ్బరి చెట్టుపై పిడుగుపడి చెట్టు దగ్ధం ..

ఆదివారం సాయంత్రం గార్ల మండలంలోని సత్యనారాయణపురం గ్రామానికి చెందిన మోటూరు రాధా ఇంట్లో కొబ్బరి చెట్టు మీద పిడుగు పడి చెట్టు పూర్తిగా కాలిపోయిందని స్థానికులు తెలిపారు..

## తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం వస్తుంది : వాసిరెడ్డి రామనాథం

మధిర కెరటం న్యూస్ ప్రతినిధి : ఈరోజు తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయంలో ఖమ్మం పార్లమెంటు అధ్యక్షులు శ్రీ వాసిరెడ్డి రామనాథం అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశం జరిగింది. కార్యాలయంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. వాసిరెడ్డి రామనాథం మాట్లాడుతూ తెలంగాణా లోకసభ ఎన్నికల్లో కూడా పార్టీ అధిష్ఠానం నిర్ణయం ప్రకారం పార్టీ శ్రేణులు నడచు కోవాలని అన్నారు .రాష్ట్రవ్యాప్తంగా చంద్రబాబు నాయుడు జన్మదిన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు, తెలుగు ప్రజలు వారి అభిమానాన్ని చాటుకున్నారని అన్నారు. ఆంధ్ర రాజకీయల్లో ఎన్డీఏ,జనసేన,తో కలిసి పొత్తులో తెలుగుదేశంపార్టీ కచ్చితంగా అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా



తెలుగుదేశం పార్టీ పూర్వవైభవాన్ని పుంజుకుంటుందని అన్నారు. ఎన్టీఆర్ తరువాత చంద్రబాబు నాయుడు పరిపాలన విధానం అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలతో సుపరిపాలన అందించిన తెలుగుదేశంపార్టీని తెలుగు రాష్ట్రాల ప్రజలు గుండెల్లో పెట్టుకున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఉపాధ్యక్షులు మల్లాది హనుమంతరావు, కొండబాల కర్ణాకర్, మల్లెంపాటి అప్పారావు, చుండూరు రాజేశ్వరి, వాసిరెడ్డి భాస్కర్ రావు, మేడిపల్లి రాణి, కట్రం స్వామి, బీవీ రాఘవులు, సానబోయిన శ్రీనివాస్ గౌడ్, పసలం వెంకటేశ్వర్లు, పోటు సరస్వతి, మందపల్లి రజిని, ఆర్ఎం రామయ్య, తాళ్లూరి అప్పారావు, నల్లమాస మల్లయ్య, మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## పుష్పాలంకరణ కార్యక్రమానికి హాజరై చిన్నారిని దీవించిన కాంగ్రెస్ నాయకులు



మధిర కెరటం న్యూస్ ప్రతినిధి :
మధిర పట్టణంలో రెడ్డి గార్డెన్ ఫంక్షన్ హాల్ నందు ఆత్కూరు గ్రామవాసి మల్ల పుల్లారావు భవాని ల కుమార్తె మల్ల ఉపాసన పుష్పాలంకరణ కార్యక్రమానికి హాజరై చిన్నారిని దీవిస్తున్న మధిర మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మీనుగు వెంకటేశ్వర్లు. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బొల్లెపోగు సత్యానందం, మండల యూత్ నాయకులు మీనుగు చైతన్య,అంకె వేలాద్రి,దూదెకుల హైదర్ సాహెబ్ రామకృష్ణ, గ్రామ కిసాన్ సెల్ కంభంపాటి రవికుమార్, ఎస్కె కాసిం , మీనుగు వేలాద్రి, అంకె విజయ్, మల్ల శివయ్య తదితరులు పాల్గొన్నారు చిన్నారిని దీవించారు

## వంగవీడులో ఉప్పలమ్మ కార్యక్రమానికి హాజరైన మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ సభ్యులు



మధిర కెరటం న్యూస్ ప్రతినిధి :మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో స్విమ్మర్స్ మిత్రులు వంగవీడు గ్రామం చీరాల సత్యనారాయణ గృహంలో ఉప్పలమ్మ కార్యక్రమానికి హాజరై దేవుని దర్శించుకుని అనంతరం అన్నదానం లో పాల్గొన్న మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ సభ్యులు. ఈ కార్యక్రమంలో జంగా శ్రీనివాస రెడ్డి, పల్లపోతు ప్రసాదరావు, రంగిశెట్టి శ్రీనివాసరావు, ఏలూరు దుర్గాప్రసాద్, వేముల నవీన్, కొలగాని ప్రసాద్, బ్యాంక్ ఎంప్లాయి భాస్కర్, వట్టే సైదులు తదితరులు పాల్గొన్నారు

## డ్రైనేజీని బాగు చేయండి రోడ్డుమీదకు మురుకు నీరు రాకుండా చేయండి


- మున్సిపల్ అధికారులకు 12వ వార్డు ప్రజల విజ్ఞప్తి



మధిర కెరటం న్యూస్ ప్రతినిధి: మధిర మున్సిపాలిటీ లోని 12వార్డ్ లో డ్రైనేజీ సక్రమంగా లేక మురికి నీరు రోడ్డు పైకి వచ్చి దుర్వాసంతో ఉంటూ ప్రజలకు ఇబ్బంది జరుగుతుందని ఆవార్డులోని ప్రజలు కోరుకుంటున్నారు. ఇప్పటికైనా డ్రైనేజీ వ్యవస్థను బాగు చేయాలని మున్సిపాలి టీ అధికారులను కోరుతున్నారు.

# పలు శుభకార్యాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు

మధిర కెరటం న్యూస్ ప్రతినిధి: చిన్న బీరువల్లి గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు చెరుకు రామకృష్ణ కుమారుని వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మీనవోలు గ్రామం లో జరుగుతున్న బిఆర్ఎస్ పార్టీ ఎర్రుపాలెం మండల కార్యదర్శి యొన్నం శ్రీనివాసరెడ్డి కుమారుని వివాహంకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కొత్తపాలేంలో బిఆర్ఎస్ నాయకులు



ఆవుల ముత్తయ్య కుమరుని వివాహానికి హాజరై నూతన వధూవరు లను ఆశీర్వదించారు. మాటూరు గ్రామంలో జరుగుతున్న రాయబ రపు జాన్ కుమారుడు అశోక్ రిసెప్షన్ కు హాజరై నూతన వధూవ రులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బాణోత్ కొండ, కాకాని శ్రీను, పంబి సాంబశివరావు,మల్లికార్జున రెడ్డి, తోట శ్రీను,హుస్సేన్, స్టాలిన్ కలసాని వెంకట నారాయణ, రాము,ఎర్రయ్య పాల్గొన్నారు.

# హామీలు అమలు చేసేంత వరకూ

# వెంటాడి.. వేటాడుతాం




- **విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నేతలు**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఇచ్చిన హామీలను అమలు చేసేంత వరకూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వెంటాడి, వేటాడతామని బీఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఆదివారం ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో నామ మాట్లాడారు. ప్రజల పక్షాన నిలబడి పోరాడతామని, పార్టీ కార్యకర్తలకు అన్ని విధాలా అండగా ఉండి, మద్దతుగా నిలుస్తామని చెప్పారు. ఎక్కడికి వెళ్లినా ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందని, ప్రజలు కాంగ్రెస్ మోసాన్ని గ్రహించారని, ఈ ఎన్నికల్లో పొరపాటును







సరిదిద్దుకుని, తనను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. కేసీఆర్ బస్సు యాత్రను జయప్రదం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ హత్య, దాడుల సంస్కృతిని పార్టీ జిల్లా అధ్యక్షుడు , ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఖండించారు. నామ నాగేశ్వరరావు గెలవబోతున్నారన్న సంగతి తెలిసి డైవర్ట్ రాజకీయాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఎవరెన్ని చేసినా నామ గెలువును అడ్డుకోలేరని చెప్పారు. ఇంకా విలేకరుల సమావేశంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,పార్టీ ఖమ్మం నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, నాయకులు వీరన్న, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో 24న ఇంటర్ ఫలితాలు




**హైదరాబాద్:ఏప్రిల్ 21:** తెలంగాణ ఇంటర్ ఫలితాల విడుదల తేదీపై స్పష్టత వచ్చింది. ఈ బుధవారం ఏప్రిల్ 24న విడుదల చేయాలని విద్యాశాఖ నిర్ణయించింది. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితా లను ఉదయం 11 గంటలకు అధికారులు వెల్లడించను న్నారు. ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19 తేదీల మధ్య ఇంటర్మీడియట్ పరీక్షలను ప్రభుత్వం నిర్వహించింది. రెండు సంవత్సరాలకు కలిపి 9,80,978 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. మార్చి 10 నుంచి ఈనెల 10 తేదీల మధ్య మూల్యాంకనాన్ని పూర్తి చేశారు. గతేడాదితో పోల్చితే ఈ సంవత్సరం 15 రోజుల ముందుగానే ఫలితాలు ప్రకటించబోతున్నారు. 2023లో మే 9న రిజల్ట్స్ వచ్చాయి. ఈసారి మార్కుల నమోదు లో ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా అధికారులు పకడ్బంధీ చర్యలు తీసుకున్నారు. జవాబు పత్రాలను మూడు సార్లు పరిశీలించారు. కోడిం గ్, డీకోడింగ్ ప్రక్రియలను జాగ్రత్తగా పూర్తిచేశారు.

# జిల్లాలో దయాకర్ రెడ్డి పర్యటన

- **మమత రోడ్డులో ఆరా డ్యాన్స్ స్కూల్ ప్రారంభం**
- **పలు వివాహ వేడుకలకు హాజరు**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి జిల్లాలో ఆదివారం పర్యటించారు. నగరంలోని మమత ఆస్పత్రి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఆరా డ్యాన్స్ స్కూల్‌ను ప్రారంభి ంచారు. మంచి నృత్య ప్రదర్శనల శిక్షణతో నిర్వాహకులు చక్కటి ఆదర ణ పొందాలని దయాకర్ రెడ్డి ఆకాంక్షించారు. అనంతరం 59వ





డివిజన్ దానవాయిగూడెంలో మద్దెల నారాయణ కుమారుడు, ఖమ్మం రూర ల్ మండలం సాయిప్రభాత్ నగర్‌లోని



చల్లపల్లి గార్డెన్స్‌లో తుమ్మ నాగచంద్రా రెడ్డి కుమారుడు, మద్దులపల్లిలో తూమాటి నారాయణ కుమారుడు, ఖమ్మం నగరంలోని వాసవి గార్డెన్స్ లో జబ్బూరి రమణారెడ్డి కుమారుని పెళ్లి వేడుకల్లో పాల్గొన్నారు. పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించి నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. అదేవిధంగా కారేపల్లిలో ఇమ్మడి తిరుపతిరావు ఇంట్లో జరిగిన ఉప్పలమ్మ వేడుకలో, ఖమ్మం నగరంలోని 60వ డివిజన్ రామన్నపేటలో జరిగిన పంచెకట్టు వేడుకకు హాజరె చిన్నారులను ఆశీర్వదించారు.